మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
03 మంగళవారం ఫిబ్రవరి 2026 పేజీలు:8


# కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపిన మత్స్యకారులు



**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 02:** బంగ్లాదేశ్‌లో అనుకోని పరిస్థితుల్లో చిక్కుకుపోయి, ప్రాణాపాయ స్థితి నుండి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్న తమను ఆదుకున్న విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌కు మత్స్యకారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసిన మత్స్యకారులు వారి కుటుంబ సభ్యులు, తమ క్షేమ సమాచారం తెలుసు కుంటూ నిరంతరం పర్యవేక్షించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. బంగ్లాదేశ్‌లో మత్స్యకారులు ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసిన వెంటనే, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకున్నారు. మత్స్యకారులు సరిహద్దు దాటి భారత్‌లోకి ప్రవేశించే వరకు, అక్కడి నుండి గమ్యస్థానాలకు చేరుకునే వరకు కలెక్టర్ కార్యాలయం నుండి నిరంతరం పర్యవేక్షణ కొనసాగింది. మత్స్యకారులు క్షేమంగా తిరిగి రావడంతో వారి కుటుంబాల్లో నెలకొన్న ఆందోళన తొలగిపోయి ఆనందం వెల్లి విరిసింది. "కలెక్టర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే మేము ఈరోజు మా కుటుం బాలతో ఉన్నాం" అని మత్స్యకారులు భావోద్వేగానికి లోనయ్యారు. మత్స్యకారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారు సురక్షితంగా తిరిగి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# మంత్రిని విమర్శించే స్థాయా నీది ?

## మీడియా సమావేశం లో ఎంపీపీ పై విరుచుకుపడ్డ వంశధార డిసి చైర్మన్ : కర్రి అప్పారావు



**టెక్కలి జనవరి 02 మనం న్యూస్ :** గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో వంశధార ఎక్కడుందో నీకు తెలియదని ఎంఎపీగా ఉండి నీ సొంత గ్రామానికే నీళ్లు ఇవ్వలేకపోయిన నీవు మా నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడ్ని విమర్శించే స్థాయి నీకు లేదని కోటబొమ్మాళి వైకాపా ఎంపీపి రోణంకి ఉమా మల్లేశ్వరరావు పై వంశధార డిసి. కమిటీ చైర్మన్ , లఖందిడ్డి గ్రామ మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు విరుచుకుపడ్డారు. సోమవారం ఉదయం ఆయన లఖందిడ్డి గ్రామం లో మాజీ సర్పంచ్ కర్రి చెల్లయ్యతో కలసి మీడియా సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ ఇటీవల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో పాటు పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి లఖందిడ్డి , మూల పేట, గంగరాం విచ్చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు లఖందిడ్డి గ్రామంలో కర్రి అప్పారావు అద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ గంగరాం గ్రామానికి చెందిన వ్యక్తే గత ప్రభుత్వం లో ఎంపీపీగా ఉన్నారని వంశధారకు సంబంధించి తట్టేడు మట్టి కూడా వేయలేదని మంత్రి అన్నారని అవి తప్పుడు మాటలని వైకాపా ఎంపీపి సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపులో వీడియోలు రిలీజ్ చేశారని ఇది మంచి పద్దతి కాదని అన్నారు. ఎంపీపీగా మీరు ఎన్నికయ్యారని వంశధార మూడు పువ్వులు ఆరు కాయలుగా తయారవుతుందని చాలా సంతోష పడ్డామని కానీ వైకాపా ప్రభుత్వ హయాంలో ఎంపీపీగా ఉన్న నీవు వంశధారకు సంబంధించి తట్టెడు మట్టి వేయకపోవడం అసలు వంశధార ఎక్కడుందో తెలియని నీకు మా నాయకుడ్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. 2014 నుంచి 2019 వరకు 2024 నుంచి నేటి వరకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తప్ప మీ వైకాపా ప్రభుత్వం చేసిన అబివృద్ధి కార్యక్రమాలు ఒక్కటంటే ఒక్కటి లేదని తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక ఇలాంటి తప్పుడు కూతలు కూస్తున్నారని అన్నారు. ఏ పార్టీ అధికారంలో వున్నప్పుడు గ్రామాలు అభివృద్ధి జరిగాయో బహిరంగ సమావేశానికి మీరు సిద్ధమా? ఎక్కడకు రావాలో చెప్పండి సమావేశం ఏర్పాటు చేయండని ఆ సమావేశంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సాక్షాధారాలతో మీ ముందు ఉంచుతానాని కర్రి అప్పారావు వైకాపా నాయకులకు సవాల్ విసిరారు. పార్టీలకు , కులాలకు, మతాలకు అతీతంగా కింజరాపు కుటుంబం టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే శభాష్ అనకపోయినా పరవాలేదు గాని ఇలాంటి తప్పుడు విమర్శలు చెయ్యడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

# ముగుస్తున్న సర్పంచ్‌ల పదవీ కాలం..ఎన్నికలు

**జనవరి 02 మనం న్యూస్ శ్రీకాకుళం :** గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం మరో రెండు నెలల్లో ముగుస్తుండడంతో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గ్రామస్థాయిలో చర్చ మొదలైంది. ఇప్పటికే గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు ఫ్రీజింగ్‌లో ఉన్నాయి. జిల్లాలోని 912 గ్రామ పంచాయతీలు ఉండగా 2021 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. పది, ఇంటర్ పరీక్షలు, జన, కులగణన నేపథ్యంలో ఎన్నికలు జరుగుతాయా లేదా ప్రత్యేక అధికారులు వస్తారా అనే సందిగ్ధం నెలకొంది.




# ఐ ఎఫ్ ఆర్ పై అవగాహన





**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 2** ఐ ఎఫ్ ఆర్ ఉన్నందున దానిని దృష్టిలో పెట్టుకుని హార్బర్ ఇంచార్జ్ ఏసీపీ సౌత్ వై.శ్రీనివాస్ , వన్ టౌన్ సీఐ వర ప్రసాద్ ఫిషరీస్ జేడీ ఎఫ్డిఓ హాజరై మత్యకారులు వేటకు వెళ్ళినప్పుడు ఐ ఎఫ్ ఆర్ నిమిత్తం తీసుకోవలసిన జాగ్రత్తలు వేటకు గల నిషేధ ప్రదేశాలు వేట టైమింగ్స కోసం బోట్ యజమానులందరికీ తెలియపరిచి తగిన జాగ్రత్తల కోసం వివరించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో బోట్ యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ చెర నుంచి మత్స్యకారులకు విముక్తి!

◆కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో
◆నిత్యావసర సరుకులు అందజేసిన అధికారులు
◆ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్న



**జనవరి 02 మనం న్యూస్ నిమ్మాడ :** బంగ్లాదేశ్ నౌకాదళం చెరలో చిక్కు కున్న తొమ్మిది మంది విజయనగరం జిల్లా మత్స్యకారుల విడుదల వ్యవహారం సుఖాంతమైంది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన శాఖా పరంగా తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా మత్స్యకారులు సోమవారం క్షేమంగా విశాఖ తీరానికి చేరుకున్నారు. అధికారులు వారికి స్వాగతం పలికారు. 4లో

# కింతలి కో-ఆపరేటివ్ సొసైటీ రైతులకు వడ్డీ రాయితీ పంపిణీ



కింతలి, ఫిబ్రవరి 2: కింతలి కో-ఆపరేటివ్ సొసైటీ పరిధిలోని రైతులకు వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు ప్రభుత్వం నుండి అందిన రాయితీ నగదును ప్రతినిధులు అందజేశారు.

వార్తలోని ముఖ్య అంశాలు:

రాయితీ మొత్తం: కింతలి కో-ఆపరేటివ్ సొసైటీ పరిధిలోని 528 మంది రైతులకు మొత్తం రూ. 11,34,388/- వడ్డీ రాయితీగా లభించింది.

లబ్ధి పొందిన గ్రామాలు: కింతలి, కె. వల్లాపురం, అవురువాడ, ఎల్. పొన్నవోలు, జాలంపల్లి, పొంగలిపాక గ్రామాల రైతులు ఈ ప్రయోజనాన్ని పొందారు.


**వడ్డీ రాయితీ విధానం:** 7% వడ్డీతో పంట రుణాలు తీసుకుని, సకాలంలో రెన్యూవల్ చేసుకున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 4% వడ్డీని రాయితీగా తిరిగి చెల్లిస్తాయి.

**భీమా సౌకర్యం:** సొసైటీ రైతులకు 59 ఏళ్ల లోపు సహజ మరణం సంభవిస్తే రూ. 50,000/-, ప్రమాద వశాత్తు మరణిస్తే రూ. 2,00,000/- ఇన్సూరెన్స్ వర్తిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

**రుణాల వివరాలు:** ఒక ఎకరానికి పంట రుణం (జతీశీజూ ూశ్రీుఅ) కింద రూ. 1 లక్ష వరకు 7% వడ్డీకి, వ్యవసాయేతర రుణాల కింద ఎకరానికి రూ. 5లక్షల వరకు 12.5% వడ్డీకి రుణాలు ఇవ్వబడతాయి.

**పాల్గొన్న ముఖ్యులు:** ఈ కార్యక్రమంలో కింతలి కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ఉండూరు దేముడు, డైరెక్టర్లు నమ్మి అర్జున్, కెమిశెట్టి గణేష్, ఔూజలు మైచర్ల సన్యాసిరావు పొంగలిపాక, బగుడి సీతా రామయ్య కె. వల్లభాపురం ,వఞ ఔూజ చింతలపాటి రాజుగారు, మాజీ సర్పంచ్ పల్లా శ్రీను, ంఞూ నాయకులు కలవలపల్లి సోమన్న దొర, తాలపురెడ్డి రామన్నదొర, గ్రామ శాఖ ంఞూ అధ్యక్షుడు మజ్జి బాబ్జి,జనసేన మైచర్ల అర్జున్ నాయుడు మరియు సొసైటీ సిబ్బంది రమేష్, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేత



**చోడవరం మనం ప్రతినిధి ఫిబ్రవరి 02 :** ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు, శానిటేషన్ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి సోమవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ (డిఈఓ) కార్యాలయంలో సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు ప్రైవేటీకరణకు పథకాన్ని అప్పగించరాదని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, కేంద్ర బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి ఎక్కువ బడ్జెట్ని కేటాయించాలని, శానిటేషన్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ స్కూల్లో ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం ప్రమాద బీమా సౌకర్యం లేదని ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.బి.బి జిల్లా కోశాధికారి, ఎం.శ్రీదేవి జిల్లా అధ్యక్షురాలు, సూర్యలక్ష్మి, శానిటేషన్ కార్మికుల జిల్లా కార్యదర్శి జానకి, అధ్యక్షురాలు శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయుడి సేవా సంకల్పం - గ్రామ పరిస్థితి చూసి చలనం

-గురువు వచ్చాడు - గ్రామాన్నే మార్చాడు

-పరమశింగవరం అభివృద్ధికి ఉపాధ్యాయుడు పవన్ అంకితభావం

-100 మంది పిల్లలకు దుస్తులు పంపిణీ విద్యుత్ వెలుగులు





**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 2 మనం ప్రతినిధి :** మండలంలో గుమ్మిరేవుల పంచాయతీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం పరమశింగవరం. గ్రామం ఏర్పడి దాదాపు 70 సంవత్సరాలు గడిచినా రహదారి, విద్యుత్, త్రాగునీరు, పక్కా గృహాలు, పాఠశాల భవనం వంటి మౌలిక వసతులు లేక ఆదివాసీలు ఎన్నాళ్లుగానో దుర్భర జీవితం గడుపుతున్నారు. ఎత్తైన మూడు కొండలు దాటి మాత్రమే చేరుకునే ఈ గ్రామాన్ని ఏ ప్రభుత్వ అధికారి పెద్దగా పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా గర్భిణీలను ఆసుపత్రికి తరలించేందుకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం నియమించిన ఉపాధ్యాయుడిగా అనకాపల్లి జిల్లా యలమంచిలి ప్రాంతానికి చెందిన పవన్ పరమశింగవరం గ్రామానికి రావడంతో అభివృద్ధికి బీజం పడింది. గ్రామ పరిస్థితులు, పిల్లల దయనీయ స్థితిని చూసిన ఆయన చలించిపోయి, "ఈ గ్రామాన్ని మార్చాలి" అనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. గ్రామంలో చదువుతున్న 67 మంది విద్యార్థులకు సరైన దుస్తులు కూడా లేవని గమనించిన పవన్, తన స్వగ్రామానికి చెందిన ప్రశాంత్ బట్టల షాపు యాజమాన్యంతో మాట్లాడి



100 మంది పిల్లలకు రెండు జతల చొప్పున దుస్తులు పంపిణీ చేయించారు. ఈ చర్య గ్రామంలో ఆనందాన్ని నింపింది. అలాగే 20 మంది పిల్లలకు ఆధార్ కార్డు లేకపోవడం గుర్తించి, జీకేవీధి ఎంపిడిఓ సహకారంతో గుమ్మిరేవుల సచివాలయంలో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయించి వెంటనే ఆధార్ నమోదు చేయించారు. దీని ద్వారా పిల్లలకు ప్రభుత్వ పథకాల దారి తెరచుకుంది. గ్రామానికి ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంపై స్పందించిన పవన్, పాడేరు ఎలక్ట్రికల్ డీఈకి దరఖాస్తు చేయగా, సంబంధిత అధికారుల ఆదేశాలతో వెంటనే పరమశింగవరం గ్రామానికి విద్యుత్ కనెక్షన్ మంజూరైంది. రాత్రివేళల్లో కూడా గ్రామం వెలుగులతో మెరిసింది. పిల్లల విద్యకు శాశ్వత పరిష్కారంగా పాఠశాల భవనం మంజూరు చేయాలని అధి కారులకు అర్జీ పెట్టగా, తాజాగా ?14.5 లక్షలతో స్కూల్ భవన నిర్మాణానికి అధికారులు ఆమోదం తెలిపారు. ఇది గ్రామ భవిష్యత్తుకు కీలక మైలురాయిగా మారింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పవన్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతం ఎన్నాళ్లుగానో అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులు, పక్కా గృహాలు, స్కూల్ భవనం, అంగన్వాడీ భవనం నిర్మించాలని కోరారు. గ్రామస్తులు మాట్లాడుతూ, "ఇలాంటి గొప్ప మనసున్న ఉపాధ్యాయుడు మా గ్రామానికి రావడం మా అదృష్టం. పవన్ రావడంతో పరమశింగవరం గ్రామం కొత్త రూపు సంతరించుకుంది" అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఒక ఉపాధ్యాయుడి సేవా సంకల్పం... 70 ఏళ్ల నిర్లక్ష్యానికి చెక్ పెట్టిన అభివృద్ధి కథగా పరమశింగవరం నిలుస్తోంది.

# అనకాపల్లి జిల్లా యాదవ సంఘం మహిళ అధ్యక్షురాలుగా చల్లా కృష్ణవేణి




**దేవరాపల్లి మనం ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా యాదవ సంఘం మహిళ అధ్యక్షురాలుగా చల్లా కృష్ణవేణి నియమితులయ్యారు ఇటీవల ఆమె కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బోర్ డైరెక్టర్ గా దేవస్థానం కమిటీ నియమించడం తెలిసిన విషయమే కృష్ణవేణి బోర్డ్ డైరెక్టర్ గా భక్తులకు అంకితభావంతో సేవ సామాజిక సేవారంగంలో అనుభవాన్ని గుర్తించి యాదవ మహిళా సంఘం నూతన అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ యాదవ మహిళల ను ఒకే తాటిపైకి తీసుకు వచ్చి సంఘం బలోపేతానికి అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు తనకు ఇచ్చిన అవకాశాన్ని కి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు సబ్బి శ్రీను కరక సోమనాయుడు పంచాదారల కన్నారావు సూరిబాబు మొల్లి సన్నీ బాబు మొల్లి ప్రసాదు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వార్థంవిడిచిమనదిఅనేభావనపెంపొందించుకోవాలి

ఎమ్మెల్యే శ్రీ రేగం మత్స్యలింగం



**అనంతగిరి పిబ్రవరి 2మనంన్యూస్ :** ప్రతి మనిషి నాది అనే స్వార్థం విడిచి మనది అనే భావాన్ని పెంపొందించుకోవాలని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలో గుమ్మకోట పంచాయతీ పూతిక వలస ప్రకృతి వ్యాలీ రిసార్ట్ లో సోమవారం నుంచి ప్రారంభమైన మహా కరుణ ధ్యాన మహా చక్రం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం. పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ఆధ్వర్యంలో మహా కరుణ ధ్యాన చక్రాన్ని వరుసగా ఏడు సంవత్సరాలనుండి నిర్వహిస్తున్నామని ప్రకృతి ర్యాలీ అధినేత దాట్ల రాయ్ జగపతి రాజు తెలిపారు. బ్రహ్మశ్రీ పత్రీజీ ఆశీస్సులతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరవడం ఆనందంగా ఉందని హింసను వీడనాడి ప్రతి ఒక్కరు అహింస విధానాలు పాటించేందుకుగాను ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ధ్యానం యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. సొసైటీ ద్వారా గిరిజనుల జీవన విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం దబ్బలపాడు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శెట్టి నీలవేణి వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ. గుమ్మ కోట సర్పంచ్ పాగి అప్పారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ ఉమామహేశ్వరి దేవి తీర్థ కళ్యాణ ముగింపోత్సవం



**దేవరాపల్లి మనం ప్రతినిధి :** శ్రీ ఉమామహేశ్వరి దేవి తీర్థ కళ్యాణం మహోత్సవం అత్యంత వైభవంగా ఐదు రోజులు పాటు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు సోమవారంతో తీర్థ మహోత్సవం ముగిసింది మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మండల టిడిపి అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ జలశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి కబడ్డీ ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరిగింది ఉత్కంఠంగా జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ఎన్ వై ఎస్ అనకాపల్లి జట్టు గెలుపొందింది ద్వితీయ స్థానంలో వైజాగ్ వారియర్స్ నిలవగా తృతీయ ఆఖరి స్థానాల్లో దేవరాపల్లి తిమిరాం గ్రామాలుకు చెందిన జట్లు విజేతలుగా నిలిచారు కబడ్డీ ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా బహుమతులను అంద జేశారు. ఐదు రోజులపాటు నిర్వహించిన తీర్థ మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తన సిబ్బందితో ఎస్సై వి సత్య నారాయణ గట్టి బందోబస్తు నిర్వహించారు రాత్రి గ్రామ పురవీధుల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# ఆర్ఎంపీల సమస్యలపై మంత్రికి వినతి



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 2 :** విజయనగరం పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యం సంఘం ప్రతినిధులు కలిసి ఆర్ఎంపీల సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్లు ఆనందపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన గుర్తింపు జీవోను పునరుద్ధరించాలని, వారిని అధికారికంగా హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తించి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో వైద్య సదుపాయాలు తక్కువగా ఉండటంతో ఆర్ఎంపీలు ప్రజలకు అత్యవసర సమయంలో కీలక సేవలు అందిస్తున్నారని, వారికి సరైన గుర్తింపు ఉంటే సేవలు మరింత మెరుగవుతాయని సంఘం ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి, గౌరవ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, సంఘ సలహాదారు కోన ప్రకాష్, జోనల్ ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పకా పాటించాలి




**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 2 :** సమాజంలో ప్రతి ఒక్కరి ప్రాణం అమూల్యమని, రహదారి ప్రమాదాలను తగ్గించాలంటే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఓ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ దళాయి పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం అవసరమని, ఇందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని సూచించారు.
సోమవారం ఉదయం ఆనందపురం జంక్షన్ వద్ద ఓ ఎస్ జి ఫౌండేషన్ మరియు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించాలంటే వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని, మితిమీరిన వేగాన్ని నియంత్రించాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ ఎస్ ఐ శివ, ట్రాఫిక్ ఎస్ ఐ పాపారావు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పీతల గోవింద్, చల్ల రామిరెడ్డి, యారంశెట్టి సంతోష్, పైడిరాజు, జోనల్ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, సలహాదారు కోన ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, సహాయ కార్యదర్శి కె. నారాయణరావు, వినోద్, పి. సుధాకరరెడ్డి, రఘు, శ్రీనివాస్, శ్రీ వెంటేశ్వర స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

## పెన్షన్ రాక ఇబ్బంది పెడుతున్న వృద్ధుడు
## నేనున్నానంటూ ముందుకొచ్చిన రాంబిల్లి వైస్ ఎంపీపీ
## ప్రతీ నెల 4 వేలు అందించేందుకు శ్రీకారం

అచ్యుతాపురం-**మనం ప్రతినిధి ఫిబ్రవరి 2:** లాలంకోడూరు గ్రామానికి చెందిన కొమ్మోజు అచ్చియ్య కుటుంబం ఆర్థికంగా చితకలపడింది. ఉన్న ఒక్కగాన ఒక్క కొడుకు కాలం చెల్లించడంతో ఆ కుటుంబం ఆర్థికంగా వెనుకబడింది. లాలంకోడూరు గ్రామంలో ఓ చిన్న పెంకిటింటిలో బార్య భర్తలు జీవనం సాగిస్తున్నారు. అచ్చియ్యకు కొన్ని రోజులు ముందే చిన్న పాటి ప్రమాదం జరిగి కాలు విరిగి మంచాన పడ్డాడు. అప్పటి నుండి ఆ కుటుంబం మరింత ఆర్థికంగా వెనుకబడింది. అయితే అచ్చియ్య వయస్సు ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాల రికార్డుల ప్రకారం 01-08-1959 అంటే 62 సంవత్సరాలు కానీ తనకు మంజూరు చేసిన ఆధార్ కార్డులో 1971 సంవత్సరంగా రికార్డుకు ఎక్కింది. దీని కారణంగానే అచ్చియ్య ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు అలుపెరిగి పెన్షన్ కోసం తిరుగుతున్న కూడా అధికారులు తమ ఆర్జిను పక్కనపెడుతున్నారు. అయితే విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రాంబిల్లి వైస్ ఎంపీపీ కసిరెడ్డి నర్సింగరావు ముందుకు వచ్చి



సోమవారం తన కుమార్తె జన్మదినం సందర్భంగా అచ్చియ్య కుటుంబానికి 4 వేల రూపాయలతో పాటుగా 50 కేజీల బియ్యంను అందించారు. అంతేకాకుండా అచ్చియ్యకు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు అయ్యే వరకు ప్రతీ నెల తమ నుండి 4 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే అచ్చియ్య పెన్షన్ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా నరసింగరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డి ఎస్ ఎన్ రాజు (బుజ్జి),వార్డు మెంబర్ కండిపిల్లి పోతురాజు,లాలం రమణ, లాలం మురళి,కోరంగి అప్పలరాజు, కసిరెడ్డి రమేష్ నాయుడు మరియు గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఆర్థిక బడ్జెట్ భేష్..!!

## - ఉప్పాడ అప్పారావు

**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 2 :** నూతన కేంద్ర ఆర్థిక బడ్జెట్ తో అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేకూరుతుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు అభిప్రాయపడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చాలా గొప్పగా ఉన్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. అలాగే మధ్యతరగతి కుటుంబాలకు



ఎంతో మేలు చేస్తుందని కావున ఇది జనరంజక బడ్జెట్‌గా అప్పారావు వ్యాఖ్యానించారు.

# వాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 2, మనం న్యూస్:** వాహన చోదకులు ప్రయాణ సమయాల్లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని అరకులో సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి అన్నారు. డుంబ్రిగుడ మండల కేంద్రంలోని మూడు రోడ్ల జంక్షన్ వద్ద సోమవారం వాహనచోదకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదవశాత్తు ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకున్న మృత్యువులకు దారి తీయకుండా ఉంటుందని ఆయన చెప్పారు. హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన సూచించారు. అదేవిధంగా వాహన చోదకులు లైసెన్సులను తూచా తప్పకుండా తమ తమ వద్ద పట్టుకుని వాహనాలు నడపాలని సిఐ చెప్పారు. హెల్మెట్ల ను ధరించని 11 మందికి ఎండి ఫైన్లు వేసి ఇదివరకు ఎం.వి చలానా ఉన్న




రెండు వాహనాలకు వాట్సప్ ద్వారా ఫైన్ ను కట్టించడం జరిగిందని సిఐ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థాని సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీచ్ రోడ్‌లో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ




ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 2 : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఈనెల 4వ తేదీన జరగనుంది. ఇది పురస్క రించుకుని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ మరియు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సంయుక్తంగా విశాఖ బీచ్ నందు ప్రజా అవగాహన ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు, క్యాన్సర్ పై అవగాహన బ్యానర్స్ ను ప్రదర్శిస్తూ జిల్లా గ్రామీణ వైద్యులు మరియు హాస్పటల్ నర్సింగ్ విద్యార్థులు సంయుక్తంగా రోడ్డు ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్త రాంధ్ర ఆర్ఎంపీ వైద్యుల వ్యవ స్థాపక అధ్యక్షులు జంగం జోషి, సంఘ అడ్వైజర్ కోన ప్రకాష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల శ్రీనివాసరావు, మట్టపర్తి గణేష్, గాజువాక ఇంచార్జ్ నాయక్, ప్రచార కార్యదర్శి లోగి సగణేష్, అప్పారావు, రామలక్ష్మి, పడాల వినోద్, కౌసల్య, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**అనంతగిరి పిబ్రవరి2 మనంన్యూస్ :** మండల కేంద్రంలో గల జీపీసీడబ్ల్యూ ఎస్ గ్యాస్ కార్యాలయంలో ఉజ్వల పథకం ద్వారా మంజూరు అయిన ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ లో బాగంగా ఎంపీపీ తడబారికి మితుల జడ్పీటీసీ గంగరాజు చేతులమీదుగా ఉచిత గ్యాస్ లబ్ధిధారులకు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మితుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం ద్వారా అర్హులు అయిన 150 కుటుంబాలకు ఈ పథకం ద్వారా నూతన ఉచిత గ్యాస్ కనెక్షన్ల ఇవ్వటం హర్షణీయమని,గ్యాస్ ఉపయోగించినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే గ్యాస్ కన్నెక్షన్ లేనివారు పిబ్రవరి



14 లోపు రేషన్ కార్డు ఆధార్ కార్డు సమర్పించి కొత్తకనెక్షన్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మురళి గ్యాస్ గోడౌన్ ఇంచార్జి బలరాం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై ప్రగడ నాగేశ్వరావు హర్షం



అచ్యుతాపురం-మనం ప్రతినిధి ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చారిత్రాత్మకంగా ఉందని ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు.సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ కు మరిన్ని నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి,పల్లె ప్రాంతాలకు రహదారుల నిర్మాణం లాంటి వాటికి బడ్జెట్ విడుదల చేయడంపై తెలుగు తమ్ముళ్లు కేంద్ర మంత్రి నిర్మల సితారామ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని అన్నారు.అలాంటి అబివృద్ధికి నిధులు కేటాయింపు చేయడంలో మోడి ముందుంటారు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని ఆంధ్ర రాష్ట్రానికి నిధులు విడుదల చేయడం సంతోషకర విషయ మని ప్రగడ నాగేశ్వరరావు తెలియజేసారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిసెట్టి రమణ, చోడపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుడు కర్రి వెంకట రమణ, కట్టుమూరి చిట్టేశ్వరావు,గుర్రం గోవింద తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో నేర నిర్మూలనకు పోలీసుల ముందడుగు



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 2 మనం ప్రతినిధి :** మండలంలో దుప్పులవాడ పంచాయతీ పరిధిలోని గొర్రెలోవ గ్రామంలో సోమవారం గంజాయి నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని సీలేరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీలేరు ఎస్ఐ ఎండి యాసిన్ గ్రామ యువత, రైతులతో ప్రత్య క్షంగా మాట్లాడి కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ యాసిన్ మాట్లాడుతూ గంజాయి పండించడం పూర్తిగా చట్టవిరుద్ధ మని, దానివల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని జైలు శిక్షలు విధించబడతాయని తెలిపారు. మైదాన ప్రాంతాల నుంచి ఎవరైనా గంజాయి కొనుగోలు కోసం గ్రామాలకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. అలాగే రైతులు గంజాయి వంటి అక్రమ పంటలకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, అపరిచిత నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, సైబర్ నేరగాళ్లు పంపించే అనుమానాస్పద లింకులను తెరవవద్దని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం ఎవరికీ చెప్పకూడదని, ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొని సహకరించారు. గిరిజన గ్రామాల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాలను నిర్మూలించడంతో పాటు యువతను సరైన దిశలో నడిపించవచ్చని పోలీసులు తెలిపారు.

# బంగ్లాదేశ్ చెర నుంచి మత్స్యకారులకు విముక్తి!

1వ పేజి తరువాయి

మూడు నెలలుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడటంతో వారి సంబరాలు మిన్నంటాయి. వారిని నివాసాలకు చేరుకున్నారు. గత అక్టోబర్లో మత్స్యకారులు అన్యదేశంలో బందీలుగా చిక్కుకుపోయారన్న వార్త తెలియగానే మంత్రి అచ్చెన్నాయుడు అత్యంత వేగంగా స్పందించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, ప్రతి దశలోనూ వ్యక్తిగత పర్యవేక్షణ చేశారు. మత్స్యశాఖ మంత్రిగా అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, పడవ రిజిస్ట్రేషన్ వివరాలు, మత్స్యకారుల చిరునామాలను సేకరించి కేంద్ర విదేశాంగ శాఖకు నివేదించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వద్దకు స్వయంగా సమస్యను వివరించారు మత్స్యకారుల దీనస్థితిని వివరించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు నెలల కాలంలో విడుదల కావడంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషి అభినందనీయమని మత్స్యకారులు మత సంతోషాన్ని పంచుకున్నారు .భారత కోస్ట్‌గార్డ్, బంగ్లాదేశ్ అధికారులతో మత్స్యశాఖ ఉన్నతాధికారులు నిరంతరం టచ్‌లో ఉండేలా చూస్తూ, విడుదల ప్రక్రియలో ఎదురైన సాంకేతిక అడ్డంకులను తొలగించారు. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి విడుదలైన మత్స్యకారులు సోమవారం ఉదయం విశాఖ చేరుకున్నారు. తమను సురక్షితంగా రప్పించడంలో అహర్ని శలు కృషి చేసిన మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మత్స్యకారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా అచ్చెన్నాయుడు గారే మాకు పెద్ద దిక్కుగా నిలబడ్డారు.. ఆయన చొరవ వల్లే ఈ రోజు మా వారు కళ్లముందు ఉన్నారని మత్స్యకార మహిళలు భావోద్వేగానికి లోనయ్యారు.

**మత్స్యకారుల శ్రేయస్సే లక్ష్యం..**ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. మత్స్యశాఖ మంత్రిగా మా మత్స్యకారుల క్షేమమే మాకు ప్రథమ ప్రాధాన్యం. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ సాయంతో వారిని రప్పించగలిగాం. ఆపదలో ఉన్న మత్స్యకారులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# వికసిత్ భారత్ పేరుతో ఆదివాసీ ప్రాంతాలను కార్పొరేట్ లకు మైనింగ్ అనుమతి సరికాదు

## ఆదివాసీ వ్యతిరేక బడ్జెట్- ఆదివాసీ గిరిజన సంఘం



కేంద్ర ప్రభుత్వం 2026-27 సంవత్సర బడ్జెట్ లో 53 లక్షల కోట్లు పైగా కేటాయింపులో ఆదివాసులకు 8.8 శాతం జనాభ ప్రాతిపదికన 6 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 1 లక్ష 41 వేలకోట్లు రుపాయిలు మాత్రమే కేటాయించారని అదికూడ వివిధ శాఖలకు(టీఎస్పీ )కింద కేటాయించారు తప్ప నేరుగా( మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ కు) కేటాయించింది కేవలం 15,421 కోట్లు రూపాయలు మాత్రమే గత ఏడాది కన్నా స్వల్ప కేటాయింపులు పెంచినట్లు కనిపించిన కేటాయించిన నిధులుకూడ పూర్తి స్థాయిలో ఖర్చు జరగడంలేదని కేటాయించిన నిధులకూడ దారిమల్లిస్తున్నారని ఆదివాసీ జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు .ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ కేటాయింపులో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని. అంకెల గారడీ చేసి ఆదివాసీ ప్రాంతాల్లో మైనింగ్, టూరిజం పేరుతో ఆదివాసీ హక్కులు చట్టాలు ఉల్లంఘించి బడా కార్పొరేట్ సంస్థలకు. కట్టనెడుతున్నారని (పివిటిజి)లకు పీఎం జన్మన్ యోజనకు 24 వేల కోట్లు. రూపాయలు కేటాయింపులు చేసినట్లు చెప్పిన నిధులు లేక.నిర్మాణంలో ఉన్న వేలాది ఇళ్ళలకు నిధులు లేక మధ్యలో నిలిచిపోయిందని జన్ మాన్ యోజన ఇల్లు యూనిట్ ఖరీదు.2,లక్షల 39 వేల రూపాయలు ఇల్లనిర్మాణనికి నిధులు సరిపోవడం లేదని .బడ్జెట్ కేటాయింపులో పీఎం జన్మన్ ఇల్లు నిర్మాణానికి యూనిట్ ఖరీదు 10 లక్షలు రూపాయలు నిధులు. పెంచాలని డిమాండ్ చేశారు.గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి 800 కోట్లు రూపాయలు నిధులు అవసరం ఉండగా. కేటాయింపులో స్పష్టత లేదని తాత్కాలిక భవనంలో యూనివర్సిటీ నడుస్తున్న పరిస్తితి. నిధులులేనందున నిర్మాణాలు మద్యలో నిలిచిపోయినది తక్షణమే నిధులు కేటాయించి యూనివర్సిటీ. నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఏకలవ్య పాఠశాల వసతిగృహాలకు అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు. పెంచినట్టు తెలిపిన నిధులులేక నిర్మాణంలో ఉన్న భవనాలు మద్యలో నిలిచిపోయిందని.ఎస్సీ ఎస్టీ బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీ పై బడ్జెట్ కేటాయింపులో ఎటువంటి. ప్రస్తావన లేదని ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం,మైనింగ్.కోసం ఘనంగా ప్రాధాన్యత ఉందని ప్రకటన వెనకల ఏజెన్సీలో అపారమైన. సహజవనరులు, అడవులు, భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం. సిద్ధమైందని ఆదివాసీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని. గిరిజన సంక్షేమశాఖకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట



ఎటపాక మనం న్యూస్: అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టారు. మండల పరిధిలోని చింతలగూడెం గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ర్యాంపు తయారు చేసి ఇసుక రవాణా చేయడంతో అధికారులు ఇసుక తరలించడానికి ఏర్పాటు చేసుకున్న దారిని సోమవారం రెవిన్యూ శాఖ ఎస్పై అప్పలరాజు మూసి వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు



**పాతపట్నం మనం న్యూస్ :** పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం శ్యామలాపురం గ్రామ పరిధిలో గల ర్ అండ్ ర్ కొలనిలో శ్రీ వెంకటేశ్వర స్వామి భజన మండపం నిర్మాణం కొరకు గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావుని కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామ ప్రజల ఆకాంక్షలను గౌరవించిన ఎమ్మెల్యే , వెంటనే స్పందించి టీటీడీ దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు.ఈ నిధులతో భజన మండప నిర్మాణం చేపట్టనుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న ఎమ్మెల్యే నాయకత్వం ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.

# శిక్షణా తరగతులకు హాజరైన టీడీపీ శ్రేణులు



**అచ్యుతాపురం మనం ప్రతినిధి ఫిబ్రవరి 2:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో జరుగుతున్న శిక్షణా తరగతులకు అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. నారా లోకేష్ ఆదేశాలతో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి పర్యవేక్షణలో ఈ శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ బలోపేతం మరియు రానున్న స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామాల అభివృద్ధి ,కార్యకర్తల సంక్షేమం లాంటి అంశాలపై కూడా శిక్షణలు ఇచ్చారు. తరగతులకు హాజరైన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పీలా తులసీ రామ్,మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు ,నియోజకవర్గ ఐటీడీపీ ఇన్చార్జి పతివాడ చిన్నయ్య నాయుడు ఉన్నారు.

# దివిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** చిప్పాడ దివిస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో మండలంలోని టి.నగరపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బాలల ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ శోభారాణి పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను మరియు ప్రథమ చికిత్స వస్తు సామాగ్రి దివిస్ వారిచే ఉచితంగా అందజేయడం జరిగింది. సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, ఎంపీటీసీ పల్ల నీలిమ, సిఎస్ఆర్ ఇన్చార్జి ఏ. శ్రీనివాస్, శేఖర్ బాబు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాలిటెక్నిక్ విద్యార్థినుల సత్తా




**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** తిరుపతిలోని ఎస్‌వి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ముగిసిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో భీమిలి పాలిటెక్నిక్ విద్యార్థినులు సత్తా చాటారు. చెస్‌లో జాహ్నవి ప్రథమ స్థానం, షటిల్ బాడ్మింటన్ సింగిల్స్ విభాగం లో దేదీప్య ద్వితీయ స్థానం సాధించారు. సివిల్ అధ్యాపకులు రాకేష్ దీపక్ మెన్స్ సింగిల్స్ షటిల్ బాడ్మింటన్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. మురళీ కృష్ణ, వివిధ విభాగధిపతులు, ఇంచార్జి పీడీ శ్రీవిద్య విజేతలకు అభినందనలు తెలిపారు. వీరంతా మార్చి నెలలో కేరళ రాష్ట్రంలో జరగనున్న సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# సిగ్నల్ లేమితో సచివాలయాలే స్థంభితం పడిగాపులు కాస్తూ ప్రజలకు నీరసం

## ఉత్సవాల పేరిట కోట్ల ఖర్చు - గిరి ప్రాంత సమస్యలు పట్టించుకునేదెవరు



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 2 మనం ప్రతినిధి :** మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన గాలికొండ పంచాయితీ నేడు మొబైల్ సిగ్నల్ లేమితో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడంతో గ్రామ సచివాలయాలు పూర్తిగా స్థంభించిపోయిన పరిస్థితి నెలకొంది. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వస్తున్న ప్రజలు గంటల తరబడి పడిగాపులు కాస్తూ చివరకు నిరాశతో వెనుతిరగాల్సిన దుస్థితి ఏర్పడింది.బీఎస్ఎన్ఎల్, జియో వంటి నెట్‌వర్క్ టవర్లు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి నిర్వహణ, పునరుద్ధరణపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామమంతా సిగ్నల్ లేని ప్రాంతంగా మారింది. ఫలితంగా సచివాలయాల్లో ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సచివాలయ సిబ్బంది విధుల్లో ఉన్నప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా ఏ ఒక్క దరఖాస్తు కూడా నమోదు చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ సిగ్నల్ సమస్య వల్ల ఆధార్ ధృవీకరణ, పెన్షన్లు, రేషన్ కార్డులు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల దరఖాస్తులు, సర్టిఫికెట్ల జారీ వంటి పనులు నిలిచిపోతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. చిన్న పనికైనా గ్రామం విడిచి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ఆర్థిక భారం పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ సేవలు పొందలేకపోతుండగా, యువత ఉద్యోగ దరఖాస్తులు, పోటీ పరీక్షల ఫారమ్‌లు దాఖలు చేయలేని పరిస్థితి నెలకొంది. వృద్ధులు, మహిళలు సచివాలయాల చుట్టూ తిరిగి చివరకు నిరాశతో ఇంటికి చేరాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వాలు ఉత్సవాలు, ప్రచార కార్యక్రమాల పేరిట కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుండగా, మరోవైపు మారుమూల గిరిజన గ్రామాలకు కనీస సాంకేతిక వసతులు కూడా కల్పించలేకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందా అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్య ధోరణి వల్లనే గిరిజన గ్రామాల్లో ఇలాంటి దుస్థితి నెలకొంటోందని స్థానికులు ఆరోపించారు. గిరిజనులపై చులకన భావం ప్రభుత్వాలకు, అధికారులకు తగదని స్పష్టం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు గాలికొండ పంచాయితీలో పర్యటించి నెట్‌వర్క్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, టవర్ల పునరుద్ధరణ చేపట్టి నిరంతర సిగ్నల్ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని, ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# గిరిజన గడ్డపై టూరిజం వెలుగులు- కేంద్ర బడ్జెట్‌తో అల్లూరి జిల్లాకు అభివృద్ధి బాటలు

## భాజపా మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 2 మనం ప్రతినిధి :** దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ వైపు నడిపించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తోందని భారతీయ జనతా పార్టీ గూడెంకొత్తవీధి మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ అన్నారు. స్వదేశీ స్వావలంబన లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తొమ్మిదవ బడ్జెట్ వికసిత్ భారత్ సాధనకు బలమైన పునాదిగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు ఈ బడ్జెట్ సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. ముఖ్యంగా పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించడం అభినందనీయమని చెప్పారు. అరకులోయతో పాటు అల్లూరి జిల్లాలోని ప్రకృతి రమణీయ ప్రాంతాల్లో పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం గిరిజన ప్రజలకు మేలు చేకూర్చేదిగా ఉందన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ బడ్జెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. హై స్పీడ్ రైలు కారిడార్ల ద్వారా దక్షిణ భారతానికి మెరుగైన కనెక్టివిటీ, జలమార్గాలు, లాజిస్టిక్స్ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం ద్వారా ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుందని పేర్కొన్నారు. నగర ఆర్థిక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర పన్నుల వాటాగా రూ. 64,362.16 కోట్లు కేటాయించడం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రకృతి సంపదతో నిండిన అల్లూరి జిల్లా పూర్తిగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు ఈ బడ్జెట్ సరికొత్త అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ ఏర్పాటు, 20 పర్యాటక ప్రాంతాల్లో 10,000 మంది గైడ్లకు నైపుణ్య శిక్షణ, అన్ని పర్యాటక ప్రదేశాల్లో డిజిటల్ డాక్యుమెంటేషన్ అమలు వంటి అంశాలకు నిధులు కేటాయించారని తెలిపారు. అలాగే ట్రెక్కింగ్ మార్గాల అభివృద్ధి, పర్వత ప్రాంతాలు, తీరప్రాంతాల్లో పక్షుల వీక్షణకు ప్రత్యేక మార్గాలు, 15 పురావస్తు ప్రదేశాల ఆధునీకరణ వంటి కార్యక్రమాలు బడ్జెట్‌లో చోటు దక్కించుకున్నాయని వివరించారు.స్టెమ్ విద్యను అభ్యసించే బాలికల కోసం జిల్లాకు ఒక హాస్టల్ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు, దివ్యాంగుల సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పన, మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించడం ఈ బడ్జెట్ ప్రత్యేకతగా పేర్కొన్నారు.మొత్తంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక రంగ విస్తరణ, యువత ఉపాధి లక్ష్యంగా రూపొందించిన సమగ్ర బడ్జెట్ ఇదేనని కాకూరు శేఖర్ స్పష్టం చేశారు.

# ఫుట్ పాత్ పనులకు భూమి పూజ



## రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 2 :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో హైవే నుండి గాంధి బొమ్మ మీదగా ఆటోనగర్ సెంటర్ వరకు ఇరువైపల ఫుట్ పాత్ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం జగన్ పాల్గొని ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ నేషనల్ హైవే నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఇరువైపులా ఫుట్ పాత్ పనులు చేయుట కొరకు జీవీఎంసీ నిధులు సుమారు మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్నామని. వాటిలో భాగంగా వడ్లపూడి నుండి పనులు ప్రారంభమయ్యాయని, పనులు పట్ల నాణ్యత తగ్గకుండా చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బొట్టా ప్రకాష్ రాజన్‌రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, గండేపల్లి రాము, ఈర్ల దేముడు, రాజు, బోండా నాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**మంచంగి పుట్ట మనం ప్రతినిధి :** ఈ నెల 5న మండల కార్యాలయాల వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ పిలుపు నిచ్చారు,సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం లక్ష్మీపురం, కించయిపుట్టు, బంగారుమెట్ట, కర్రిముకిపుట్టు,బుంగపుట్టు,వనుగుమ్మ సచివాలయలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు పంచాయితీ కార్యదర్శులకు అందజేశారు.వివిధ గ్రామాల్లో సభలు,ప్రచారం జరిగింది,బుంగాపుట్టు పంచాయతీలో జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ ఒకపక్క ధరలు పెరుగుదల మరోపక్క ఉపాధి లేకపోవటం వలన గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, ఇటువంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించడానికి కేంద్రంలో యూపీఏ(వన్)ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలైంది,ఉపాధి పని వల్ల గ్రామీణ ప్రాంతంలో పనులు కల్పించడంతో పేదలకు పస్తులు తప్పయి,గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో 90% నిధులు కేంద్రం ఇస్తుంటే పది శాతం రాష్ట్రాలు భరించేవి, ఎంఎన్ఆర్ జిఈఏ చట్టంని రద్దు చేసి మోడీ ప్రభుత్వం వీబీజీ రాంజీ పథకాన్ని కేంద్రం తీసుకువచ్చింది,ఈ పథకంలో కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40% నిధులు కేటాయించాలని పేర్కొన్నది, రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించకపోతే ఉపాధి పనులు ఆగిపోతాయి,మోడీ ప్రభుత్వం ఏదో ఒక విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి ఆలోచిస్తున్నది,అందుచేతనే ఈ పథకాన్ని రద్దుచేసి జి రామ్ జి పథకాన్ని అమలు చేస్తున్నది,జీ రాంజీ జీ పథకంలో వంద రోజుల పనిని 125 రోజులకు పెంచిన ఆ మేరకు నిధులు పెంచలేదు,కేంద్రం




నిధులు తగ్గాయి,కేంద్రం 90 శాతం నిధులు ఇచ్చినపుడే వంద రోజులు పని కల్పించకుండా సంవత్సరంలో 40 లేదా 50 రోజులు పనులు కల్పించారు,నిధులు తగ్గించిన మోడీ ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తాం అని చెప్పడం అంటే పేదలను మోసం చేయడమే,కావున రాంజీ పథకాని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ చేసి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు,రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు,అలాగే పీఎం జన్ మన్ లక్ష,జనరల్ ఇల్లులకు పెంచిన డబ్బై వేల రూ,విడుదల చేయాలని,సక్రమంగా బిల్లు చెల్లించాలని ఫిబ్రవరి 5న మండల కార్యాలయాలలో జరిగే ధర్నాకు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు,వివిధ గ్రామాల్లో జరిగిన ప్రచార సభలో సిపిఎం మండల నాయకులు జి.నారాయణ, కె.తిరుపతి, ఎంఎంశ్రీను,కె.శ్రీను,జి.జిన్నబందు,బాలన్న,సుబ్బారావు,సీతారాం, గోపాల్,మధు,నరేష్,చందర్ రావు,దేవన్న,సోద,గణపతి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు,

# దాడులు, కేసులతో డైవర్షన్ డ్రామాలు

- ◈ తిరుమల లడ్డూపై సిట్ చార్జిషీట్, గీతం భూదోపిడీతో ఇరకాటంలో ప్రభుత్వం
- ◈ దాన్నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే వైయస్సార్సీపీ నాయకులపై వరుస దాడులు
- ◈ లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్వేషాలకు కుట్ర
- ◈ కూటమి నాయకుల అరాచకాలపై పోలీసులకు వైయస్సార్సీపీ ఫిర్యాదు

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేస్తూ విశాఖలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై వైయస్సార్సీపీ నాయకులు 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసి వచ్చారు. అనంతరం స్టేషన్ బయట వారు మీడియాతో మాట్లాడారు. మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా అర్థరాత్రి విశాఖలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని, వాటిని ఏర్పాటు చేసిన వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఫీలయ్యే బీజేపీ నాయకులు తిరుమల లడ్డూపై టీడీపీ నాయకులు విషం చిమ్ముతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. విశాఖలో రూ.5 వేల కోట్ల విలువైన భూములు చంద్రబాబు తన కుటుంబ సభ్యుడికి చెందిన గీతంకి కట్టబెట్టడంపై మేం ఉద్యమిస్తుంటే దాన్ని డైవర్ట్ చేయడానికే ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మతాలు, పార్టీల మధ్య గొడవలు సృష్టించే కుట్ర చేస్తున్నారని వారు మండిపడ్డారు. చంద్రబాబు ప్రజల్లో భయోత్పాతం సృష్టిస్తున్నాడు.కెకె రాజు, విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు తిరుమల లడ్డూకి వాడిన నెయ్యిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, ఇతర కూటమి నాయకులు ఆరోపించినట్టుగా జంతువుల కొవ్వు కానీ, చేపల నూనె కానీ కలవలేదని సీబీఐ సిట్ చార్జిషీట్‌తో తేటతెల్లం అయ్యింది. సిట్ నివేదిక బయటకు రావడంతో రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తులు ఆరాధించే కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపైనే తప్పుడు ప్రచారం చేయడాన్ని ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని చెప్పిన వారి ఇళ్ల మీద కూటమి నాయకులు దాడులతో తెగబడుతూ విధ్వంసం సృష్టిస్తున్నారు. వారే దాడులు చేసి బాధితులైన మా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయిస్తున్నారు. వరుసపెట్టి మా పార్టీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి, విడదల రజని, బొల్లా బ్రహ్మనాయుడు, అంబటి రాంబాబుల మీద జోగి రమేష్ ఇంటి మీద ప్రణాళిక ప్రకారం దాడులు చేయించారు. చంద్రబాబు అసమర్థ పాలనను ప్రశ్నిస్తే టీడీపీ గూండాలను దాడులకు ఉసిగొల్పుతున్నారు. దాడులు, కేసులతో ప్రశ్నించే గొంతు నొక్కాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబే శాంతిభద్రతలకు విఘాతం కలిగేంచేలా వ్యవహరిస్తూ ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాడు. నేరుగా కూటమి ఎమ్మెల్యేలే దాడుల్లో పాల్గొంటూ విధ్వంసం సృష్టిస్తూ ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్టు? ఇంత చేసి కూడా తన ఎల్లో మీడియాతో ఆ నెపాన్ని వైయస్సార్సీపీ మీదకు నెట్టే కుట్ర చంద్రబాబు చేస్తున్నాడు. భక్తుల



విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లు శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలి. రాజకీయ నాయకులకు బానిసలుగా వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసులకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధిచెబుతారు. అర్థరాత్రి విశాఖలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలి. మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న కూటమి నాయకులపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఫీలయ్యే బీజేపీ నాయకులు తిరుమల లడ్డూపై టీడీపీ నాయకులు విషం చిమ్ముతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఫ్లెక్సీలపై తక్షణమే బయటకొచ్చి తొలగించేలా చూడాలి. విశాఖలో రూ.5 వేల కోట్ల విలువైన భూములు చంద్రబాబు తన కుటుంబ సభ్యుడికి చెందిన గీతంకి కట్టబెట్టడంపై మేం ఉద్యమిస్తుంటే దాన్ని డైవర్ట్ చేయడానికే ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మతాలు, పార్టీల మధ్య గొడవలు సృష్టించే కుట్ర చేస్తున్నారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి

**వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ...**రాష్ట్రంలో కూటమి నాయకులు సృష్టిస్తున్న విధ్వంసం చూస్తుంటే మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. వైయస్సార్సీపీ నాయకుల ఇళ్ల మీద పెట్రోల్ బాంబులతో దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూడటం దుర్మార్గం. అంబటి రాంబాబు గారు తన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం ప్రకటిస్తూ వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటించినా దాడులు చేసి ఇంటిని ధ్వంసం చేశారంటే ఇది ప్రణాళిక ప్రకారం ఆయన్ను అంతం చేయడానికి జరిగిన కుట్ర. ఈ దాడిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, హోంమంత్రి ఎందుకు స్పందించలేదు? తిరుమల లడ్డూ విషయంలో కూటమి నాయకులు చేసిన కుట్రను బయటపెడుతుంటే కూటమి నాయకులు తట్టుకోలేకపోతున్నారు. గీతంకి భూములు కట్టబెట్టడంపై ప్రశ్నిస్తూ ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేకపోతుంది. ప్రభుత్వంపై వస్తున్న తీవ్ర వ్యతిరేకతకు సమాధానం చెప్పుకోలేక వరుసపెట్టి మా నాయకులపై దాడులు చేస్తున్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త దాడుల్లో పాల్గొనడంపై ఏం సమాధానం చెబుతారు? తిరుమల లడ్డూపై చేసిన దుష్ప్రచారానికి వారు క్షమాపణలు చెప్పాలి. అధికార పార్టీ నాయకులే విద్వేషాలు రెచ్చగొట్టి 7లో

# ప్రగడాను కలిసిన రామన్నపాలెం టీడీపీ నేతలు



**అచ్యుతాపురం-మనం ప్రతినిధి ఫిబ్రవరి 2:** మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన ధర్మిరెడ్డి నాయుడుబాబు ఇటీవల తెలుగుదేశం పార్టీలోకి చేరిన తరువాత తొలిసారిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతానికి కృషి చేసి,అందరిని ఐక్యమత్యంగా కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ప్రగడాను కలిసిన వారిలో మాజీ ఎంపిటిసి ధర్మిరెడ్డి సన్యాసినాయుడు ,సీనియర్ నాయకులు ధర్మిరెడ్డి అప్పారావు, ధర్మిరెడ్డి సన్యాసినాయుడు (ట్రావెల్), లాలం సత్తిబాబు, ధర్మిరెడ్డి రామ కృష్ణ, సన్నిబాబు, డిఎస్ఆర్, డాక్టర్ వెంకట్, ధర్మిరెడ్డి అప్పల నాయుడు, సత్యనారాయణ ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న గంటా



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** జీవీఎంసీ మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు స్పందిస్తున్న తీరు ఆయన పరిశీలించారు. వేదికకు వచ్చిన ప్రజలతో మాట్లాడి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. వీధి దీపాలు, రోడ్లు, డ్రెయిన్లు, డెబ్రీస్ తొలగింపు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై 39 ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఏసీపీ శాస్త్రి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్, నమ్మి రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా సిబ్బంది కి సన్మానం చేసిన ప్రభుత్వ విప్



**కవిటి మనం న్యూస్ :** ఇచ్ఛాపురం శాసన సభ్యులు మరియు ప్రభుత్వం విప్ డాక్టర్ బెందళం అశోక్ తన క్యాంపు ఆఫీస్ రామయ్యపుట్టుగలో గత నెల జరిగిన డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ మెప్మా సిబ్బందికి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం సిఐ చిన్నమనాయుడు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**విశాఖ మనం న్యూస్ :**
**విశాఖ లో ఏసీబీ దాడులు**
**గాజువాక 74వ వార్డు నెహ్రూ నగర్ సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా పని చేస్తున్న గణేష్‌ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ**
**16వేలు లంచం తీసుకుంటూ పట్టు బడిన సచివాలయం ఉద్యోగి**



# వేమన పద్యాల ఆధ్యాత్మిక జ్ఞానంపై ప్రచారం..



జి.మాడుగుల మనం ప్రతినిధి: మాఘ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని వేమన పద్యాల్లో నిగూఢంగా దాగి ఉన్న ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దాం కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా, గంగరాజు మాడుగుల మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గురువర్యులు రచించిన వేమన పద్యాల వివరణతో కూడిన "నిగూఢ తత్త్వార్థ బోధిని" గ్రంథం తో పాటు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మాట్లాడుతూ, వేమన పద్యాలకు వేయి విధాల అర్థాలు కనిపించినప్పటికీ, లోతుగా పరిశీలిస్తే అవన్నీ ఆత్మజ్ఞానానికే దారి తీస్తాయని తెలిపారు. సృష్టిలోని సమస్త మానవాళికి వర్తించేలా వేమన తన పద్యాలలో దైవజ్ఞానాన్ని నింపారని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా రెడ్డి కులంలో జన్మించినవారికి తన పద్యాల ప్రచార బాధ్యతను అప్పగించారని పేర్కొన్నారు. అయితే కాలక్రమంలో వేమన గారి మహత్తు, ఆయన పద్యాల ఆధ్యాత్మిక విలువ ప్రజల్లో పూర్తిగా వ్యాప్తి చెందలేకపోయిందని, వేమన సాక్షాత్తు దైవాంశు డనే విషయాన్ని గుర్తించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వేమన జ్ఞానాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్న సదుద్దేశంతో, పరమ భక్తి భావంతో ఈ ప్రచార కార్యక్రమం చేపట్టామని వివరించారు. వేమన పద్యాల ఆధ్యాత్మిక సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక-ప్రబోధ సేవాసమితి బొద్దాం కమిటీ అధ్యక్షుడు రామినాయుడు, సురేష్, పారం నాయుడు, సూరపనాయుడు, మజ్జిరాజు, శ్యామ్, గోపాలకృష్ణ, అప్పన్న, రమణమ్మ, కొండమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దాడులు, కేసులతో డైవర్షన్ డ్రామాలు

(6వపేజి తరువాయి)

శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారు. దీనిపై గవర్నర్ కలగజేసుకుని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయాలి.సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు , డిప్యూటి మేయర కట్టామురి సతీష్ , ఎస్.ఇ.సి సభ్యులు రొంగాలి జగ్గన్నాధం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు , తాడి జగన్నాధ్ రెడ్డి , పల్లా దుర్గారావు , రాష్ట్ర అనుబందం విభాగలు కార్యనిర్వాహక అధ్యక్షులు జివి రవి రాజు , మాజీ చైర్మన్లు అలంపల్లి రాజ బాబు, ఆల్ఫా కృష్ణ , జోనల్ అనుబంధ అధ్యక్షులు పివి సురేష్, ముట్టి సునిల్ కుమార్, సేనాపతి అప్పారావు, జిల్లా అనుబంధ అధ్యక్షులు బర్కత్ అలీ, బోని శివ రామకృష్ణ , రాయపురెడ్డి అనిల్ కుమార్, కర్రి రామా రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, దేవరకొండ మార్కెండేయులు, బోండా ఉమా మహేశ్వర రావు, కార్పొరేటర్లు అల్లు శంకర్ రావు, సాది పద్మారెడ్డి, రేయ్యి వెంకట రమణ, కెవి శశికళ, వార్డు అధ్యక్షులు చొల్లంగి నాగేశ్వరరావు, బెసెట్టి విలియం ప్రసాద్, జక్కంపూడి సత్యనారాయణ , పైడి రమణ, బి గోవింద్ రాజు, డొప్పు శ్రీను, లాలం వేణు గోపాల స్వామి, మెట్ట ధమయంతి, ద్రయం శెట్టి శ్రీనివాస్ , గోడెసి శ్రీనివాస్ రెడ్డి , బొడ్డా గోవిందా, పార్టీ నాయుకులు విక్టర్ , రామన్న పాత్రుడు , దుళ్ళ రామ కృష్ణ రెడ్డి , సుశిల , గంగా మహేష్ , గాలి ప్రసాద్ , అమ్మాజీ , బొద్దేటి కిరణ్ మ్మువల సంతోష్ , బంగారు భవాని శంకర్ , పులగం శ్రీనివాస రెడ్డి , బద్రి , అనిల్, సూర్య, మహేష్ , సుజాత , రామ , అది లక్ష్మి మౌలక రెడ్డి పాల్గొన్నారు.

# చట్టాన్ని గౌరవించాలి సంయమనం పాటించాలి

**టీడీపీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు**
**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



**అమరావతి, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 02:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలతో పార్టీ శ్రేణులతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జరిగిన కొన్ని సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చట్టాలను కాలరాస్తూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచక పాలన సాగించారని గుర్తు చేశారు. అలాంటి పాలనను ప్రజాస్వామ్యబద్ధంగా వ్యతిరేకించామని, అయితే ఇప్పుడు మనమే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన మార్గం కాదని స్పష్టంగా చెప్పారు.సోషల్ మీడియాలో జరుగుతున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలకు , ప్రేరణలకు లోనై స్పందించాల్సిన అవసరం లేదని పార్టీ శ్రేణులకు సూచించారు. తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన సిద్ధాంతం, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని, చట్టాన్ని గౌరవించే పార్టీగా టీడీపీకి సమాజంలో మంచి పేరు ఉందని అన్నారు. అదే మన పార్టీకి ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్ అని స్పష్టం చేశారు.

**వికసిత్ భారత్ – స్వర్ణాంధ్ర 2047 దిశగా కేంద్ర బడ్జెట్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు, స్వర్ణాంధ్ర--2047 దిశగా రూపొందించబడిందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. అమరావతి అభివృద్ధికి రూ.1,088 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.452 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ.500 కోట్లు, గూగుల్--రిలయన్స్ డేటా సెంటర్లకు పన్ను రాయితీలు, అరుదైన ఖనిజాల అభివృద్ధికి రూ.1,000 కోట్లు కేటాయించడాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**ఆంధ్రప్రదేశ్ ఐటీ, డేటా హబ్‌గా అవతరణ**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. పోలవరం, అమరావతి, అరకు వంటి డిమాండ్ ప్రాజెక్టులు మాత్రమే కాకుండా, రూరల్-అర్బన్ ప్రాంతాలన్నీ ఎకనామిక్ హబ్‌లుగా మారబోతున్నాయని తెలిపారు. ఇది పూర్తిగా చంద్రబాబు నాయుడు నిరంతర కృషి వల్లనే సాధ్యమవుతోందన్నారు.ఆంధ్రప్రదేశ్ త్వరలోనే ఐటీ, డేటా హబ్‌గా మారబోతోందని, డేటా సెంటర్లకు 20 నుంచి 40 ఏళ్ల వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం రాష్ట్రానికి వరమని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ పార్కులకు ఇచ్చిన రాయితీలు పరిశ్రమలు, ఉపాధికి మరింత ఊతమిస్తున్నాయని చెప్పారు.

**యువతకు భరోసా – డబుల్ ఇంజిన్ సర్కార్ బలం** రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తుండటం వల్ల యువతకు భవిష్యత్తుపై గట్టి భరోసా ఏర్పడిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.**స్కిల్ కేసులో చంద్రబాబుకు క్లీన్ చిట్ –కుట్ర బట్టబయలు**స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు కి సంబంధం లేదని సిట్ స్పష్టంగా తేల్చడం శుభసూచకమని పేర్కొన్నారు. మొదట మూడు వేల కోట్లన్నారు, తర్వాత రెండు వేల కోట్లన్నారు, చివరికి ఎలాంటి లావాదేవీలు జరగలేదని సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందన్నారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేసిన కుట్ర అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో నిబద్ధత ఉండాలని, ప్రజల కోసం, రాష్ట్రం కోసం చంద్రబాబు నాయుడు నిత్యం ఆలోచించే నాయకుడని కొనియాడారు.

**చంద్రబాబు వ్యక్తి కాదు –ఒక వ్యవస్థ**

చంద్రబాబు నాయుడు గారు ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని వ్యాఖ్యానించారు. ఆయనను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా 70 దేశాలు స్పందించాయంటే ఆయన స్థాయిని అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రానికి ఒక తండ్రిలా చంద్రబాబు నాయుడు గారు మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు.

**వైసీపీ దుర్భాషపై తీవ్ర విమర్శ**

వైసీపీ నాయకుల దుర్భాష ప్రజలకు తీవ్ర అసహ్యం కలిగిస్తోందని విమర్శించారు. సీనియర్ నాయకులపై బూతులు మాట్లాడటం జుగుప్సాకరమని చెప్పారు. అంబటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత దూషణలు మానేసి అభివృద్ధిలో పోటీ పడాలని సూచించారు.

**లడ్డూ కల్తీ నుంచి దృష్టి మళ్లించేందుకే కుట్రలు**

తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీ దొరికిపోవడంతో దాన్ని దారి మళ్లించేందుకే ఇలాంటి నీచమైన ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ ఉచ్చులో పడకుండా ప్రతి కార్యకర్త సంయమనం పాటించాలని, రాష్ట్రానికి నష్టం కలగకుండా బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని స్పష్టం చేశారు.

**164 సీట్ల ప్రజాతీర్పు – బాధ్యత మరింత పెరిగింది**

164 అసెంబ్లీ సీట్లు ఇచ్చి ప్రజలు చూపిన అపార ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, అదే స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకు సాగుతామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్యసాధనకు మార్గదర్శకంగా కేంద్ర బడ్జెట్ -పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 2 :** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆంధ్ర రాష్ట్రానికి ఎన్నో మేలులు చేకూరుస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఈ బడ్జెట్ కేవలం సమాహారం కాదని వికసిత్ భారత్ లక్ష్య సాధనకు మార్గదర్శకంగా ఉందని అన్నారు. పెట్టుబడులు ఉపాధి మౌలిక సదుపాయాలు మరియు సామాజిక న్యాయానికి సమతుల్యత కల్పించే విధంగా ఆర్థిక ప్రణాళిక చేశారని ప్రశంసించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ 1,128.91 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం రాష్ట్రానికి శుభసూచికమని అన్నారు. సమగ్ర పట్టణ అభివృద్ధి కోసం అదనంగా 432 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ గల్లా చిన్న, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతబాబు, వివిధ వార్డుల అధ్యక్షులు గోమాడ వాసు సింగూరు అనంత్ నల్లూరు సూర్యనారాయణ కర్రీ దశయేంద్ర, నాయకులు వేగుంట శ్రీనివాస్, పప్పు రాజారావు, రత్నకాంత్, బాషా చంద్ర రావు పాల్గొన్నారు.

# ఈ ఈ ఎంటి కాపర్ సిద్దుకు నగదు పారితోషకం



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 2 :** ఈఈఎంటి పరీక్షల్లో జిల్లా టాపర్ గా నిలిచిన ఇస్లాస్పెట జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి జస్వంత్ సిద్ధూ 12 నగదు పారితోషికం, మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అమరావతిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈఈఎంటి నిర్వహకులు అందించారు. ఈ సందర్భంగా ఇస్లాంపేట హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో జస్వంత్ సిద్దును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గేదెల ప్రమీల, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా 2000 నగదు వారితోషకం జస్వంత్ దక్కించుకున్నారన్నారు. విశాల దృక్పథం, పెద్ద మనసుతో ఆ మొత్తాన్ని పాఠశాల అభివృద్ధి కోసం అందించడం అభినందనీయం అన్నారు. విద్యార్థి, ఆయన తల్లిదండ్రుల్లో ఉన్న ఉదారతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆనందరావు, టి శ్రీనివాసరావు, అరుణ, రామలక్ష్మి, హేమలత, రామాదేవి, బ్రహ్మానందం, రిజ్వాన్ నిజాముద్దీన్, అన్నాజీ రావు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 2 :** పిజిఆర్ఎస్ లో వచ్చే సమస్యలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జేవీఎంసీ అడిషనల్ కమిషన్ సత్యవాణి అర్జీలు రీ ఓపెన్ కాకుండా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలనీ ఆదేశించారు. గడువు దాటినా అర్జీలను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకోవాలనీ .రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే భూ సమస్యలను వేగంగా పరిష్కరించండనీ.రెవెన్యూ క్లినిక్ వల్ల ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా , అర్థవంతంగా ఉండాలనీ.రెవెన్యూ అధికారులు రెవెన్యూ క్లినిక్ లలో వచ్చే సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలనీ.గ్రామీణ మండలాల రెవెన్యూ అధికారులు భూసమస్యల పై మరింత దృష్టి పెట్టాలనీ. ముందుగా విశాఖ ఉత్సవ్‌లో బాగా పని చేసినందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.అలాగే ఐ ఎఫ్ ఆర్ కూడా విజయ వంతం చేయడానికి అధికారులందరూ సమష్టిగా పని చేయాలనీ ఆదేశించారు.

